నేటి దినపత్రిక

# సూర్య

శనివారం17

ఫిబ్రవరి 2024

పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు


## రథసప్తమి నాడు

# ఎన్నికల రణరంగంలోకి ఆదాల

**- చిమ్మ చీకట్లను చీల్చి..లోకానికి వెలుగునిచ్చే శ్రీసూర్య భగవానుడు అనుగ్రహంతో నెల్లూరు రూరల్లో అవినీతి, అరాచక, అక్రమాలను అణచివేయడమే లక్ష్యంగా దేవదేవుడు ఆశీస్సులతో కదనరంగంలోకి ఆదాల**

**-దేవదేవుని ఆశీస్సులతో ఎన్నికల శంఖారావంను పూరించిన ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**- ఇక ప్రత్యర్థుల గుండెల్లో అలజడి**

**- శ్రీసూర్య జయంతి శుభదినమున ఆదాలకు అంతా శుభమే అంటున్న ప్రజలు**





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......**రథసప్తమి నాడు తన రథాన్ని అధిరోహించే శ్రీసూర్య భగవానుడు ప్రపంచానికి వెలుగులు ఇస్తాడు.భానుడు దివ్యఆశీర్వాద సారథ్యంలో దుర్మార్గుల దుష్ట క్రియలను నెల్లూరు రూరల్ నుండి తరిమివేయడమే లక్ష్యంగా విజయ శంఖారావంను మొదలుపెట్టిన ఆదాల ప్రభాకర్ రెడ్డిశ్రీసూర్య భగవానుడు దివ్య ఆశీస్సులతో నెల్లూరు రూరల్ ప్రజల వెలుగు కిరణంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి తొలి అడుగురథసప్తమి నాడు దైవ అనుగ్రహంతో మొదలు విజయోత్సవంతో ముగింపు పవిత్రమైన రథసప్తమి పర్వదినం

మిగతా 2లో

## శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివార్లకు

# స్వర్ణ రథం అందించిన వేమిరెడ్డి దంపతులు





**రథసప్తమి సందర్భంగా అందజేత..**

**అనంతరం స్వామివారి ఊరేగింపు**

**స్వర్ణ రథం అందజేతపై హర్షించిన భక్తజనం**

**నెల్లూరు,మేజర్న్యూస్:**రాజ్యసభ సభ్యులు, సేవా భూషణులు, దాత వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్పర్సన్ ప్రశాంతి రెడ్డి దంపతులు తమ దాతృత్వాన్ని మరోసారి ఘనంగా చాటారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారికి శుక్రవారం రథసప్తమి సందర్భంగా స్వర్ణ రథం కానుకగా అందించారు. స్వామివారి మహాకుంభాభిషేకం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో స్వర్ణ రథ ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. దీంతో శ్రీశైల మల్లన్నకు తొలిసారిగా స్వర్ణం రథం సమకూరినట్లైంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణ రథం ప్రారంభోత్సవం అనంతరం భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామివారిని రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీరెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి

మిగతా 2లో

# జిల్లాలో.. బర్డ్ ఫ్లూ టెన్షన్..!!



**- మూడు నెలలు చికెన్ షాపులు బంద్**

**- కోళ్లు బయటికి వెళ్లకుండా చర్యలు**

**- చాటగుట్ల కోళ్ల ఫారం లో శానిటేషన్ ప్రక్రియ**

**- జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

**పొదలకూరు ,మేజర్ న్యూస్** జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా అధికారులు చర్యలు చేపట్టారు. గత కొద్ది రోజులుగా పొదలకూరు మండలం చాటగుట్ల గ్రామంలోని కోళ్ల ఫారాల్లో వరుసగా కోళ్లు మృతి చెందడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. దీంతో స్పందించిన జిల్లా అధికారులు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి, ఏడి అరుణ, ఇతర వైద్యులు చాటగుట్లలో పర్యటించారు. కోళ్ల ఫారాల్లో శానిటేషన్ ప్రక్రియ నిర్వహించారు. కోళ్ల ఫారాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కోళ్లు మరణించిన పది కిలోమీటర్ల మూడు రోజులు పాటు చికెన్ షాపులు నిర్వహించకూడదని ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల నుండి కోళ్లు 15 రోజులు పాటు బయటకి పోకుండా నిర్వాహకులకు సూచించారు. వ్యాధి కారణంగా చనిపోయిన కోళ్లను భూమిలో పాతిపెట్టాలని సూచించారు.

**- కోళ్ల శాంపిల్స్ భూపాల్ ల్యాబ్ కు**

జిల్లాలోని పొదలకూరు, కోవూరు మండలాల లో చనిపోయిన కోళ్ల శాంపిల్స్ ను భూపాల్ ల్యాబ్ కు అధికారులు పంపారు. కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూ కారణమా.. లేక ఏ ఇతర కారణాల అన్నది రిపోర్టు ఆధారంగా అధికారులు తేల్చనున్నారు. దీనిపై పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొత్తానికి జిల్లాలో బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్ల మాంసం అమ్మకాలు భారీగా తగ్గాయని తెలుస్తోంది.

# రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించాలి





**... జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు, కరువు మండలాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఉపాధి హామీ పనులు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై కూడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లోపాలను సరిచేసి పనులను వేగవంతం చేయాలన్నారు. అసైన్ భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో కరువు మండలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన

మిగతా 2లో

# రథసప్తమి నాడు ఎన్నికల రణరంగంలోకి ఆదాల



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని శుక్రవారం పవిత్ర రథసప్తమి సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తన ఎన్నికల ప్రచారానికి దైవఅనుగ్రహంతో శంఖారావం పూరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ కోడూరుపాడు గ్రామంలోని శ్రీశివాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పవిత్ర రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార కదనరంగంలోకి అడుగు పెట్టారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకమై ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోడూరుపాడు గ్రామంలోని శ్రీశివాలయం నుండి దేవదేవుని ఆశీర్వాదంతో మొదలుపెట్టిన ఎన్నికల ప్రచార సమరానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చేయి చేయి కలిపి అందరం ఒక్కటై నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి 2024 ఎన్నికల్లో వైస్సార్సీపీ శాసనసభ్యులుగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కానుక అందిస్తామని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, వైఎస్సార్సీపి అభిమానులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజున సూర్య భగవానుడు దివ్య ఆశీస్సులతో ఏ కార్యక్రమానికి శ్రీకారం మొదలుపెడితే ఆ కార్యం విజయపథంలో నడుస్తుంది. రథసప్తమి నాడు తన రథాన్ని అధిరోహించి ప్రపంచానికి శ్రీసూర్య భగవానుడు వెలుగులు ఇస్తాడు. శ్రీ సూర్య భగవానుడు దివ్య ఆశీస్సులతో, ఆ దేవదేవుని దివ్య అనుగ్రహంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలకు చరమగీతం పాడి, రూరల్ ప్రజలకు శాంతియుత వాతావరణంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తున్న

## ఎడ్ ఎక్స్ సంస్థ ద్వారా అందించేందుకు ఒప్పందం చేసుకోవడం గర్వకారణం






**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**మన విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతర్జాతీయ యూనివర్సిటీల ఆన్లైన్ కోర్సులను ఎడ్ ఎక్స్ సంస్థ ద్వారా అందించేందుకు ఒప్పందం చేసుకోవడం మనందరికి గర్వకారణమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఆన్లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్ ప్రతినిధులు సీఎం ఆధ్వర్యంలో ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ గా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి, సిడిసి డీన్ సిహెచ్ విజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు స్వీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఉన్నత విద్యలో కూడా నాణ్యమైన విద్య అందేలా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. మన విద్యార్థులు గ్లోబల్ సిటిజన్లుగా ఎదిగేందుకు ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల విశ్వవిద్యాలయాల్లో లభించే కోర్సులను ఎడ్ ఎక్స్ ఆన్లైన్ కోర్సుల సంస్థ ద్వారా ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టడం మన విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. దీంతో ప్రపంచ స్థాయిలో భాషా పరిజ్ఞానం, నైపుణ్యం పెంపొంది మన విద్యార్థులకు కూడా అత్యుత్తమ ప్రతిభ గల విద్యార్థులుగా తయారై, గొప్ప ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందగలుగుతారన్నారు. ఉన్నత విద్య చదువుల చరిత్రలో ఇది ఒక సువర్ణ అధ్యాయంగా ఆయన వర్ణించారు. ఈ అవకాశాన్ని వర్సిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎడెక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హుస్సేనయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి వి జ్యోత్స్న, విక్రమ సింహపురి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతుల ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

**బోగోలు మేజర్ న్యూస్:-**కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర రైతు సంఘాలు ,కార్మిక సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం బోగోలు సిఐటియు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద బంద్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సి,పి,ఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి లు మాట్లాడుతూ రైతులను ,కార్మికులను ఆదుకోవడంలో కేంద్రం విఫలమైందని, న్యాయమైన రైతుల కోరికలను తీర్చకుండా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని, దేశానికి రైతు వెన్నుముక లాంటివాడని, వారిని ఆదుకోవడంలోహొకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమాలుతున్నాయని తెలిపారు. . ఈ కార్యక్రమంలో బోగోలు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ ఎస్.కె బాదుల్లా ,కోశాధికారి తుమ్మల సీనయ్య ,తిరుపతిరావు, మండల వ్యవసాయ కార్యదర్శి భాస్కర్, బిజ్జం కృష్ణ రెడ్డి, పొట్లూరి శ్రీనివాసులు, ఎస్.కె అన్వర్ భాష ఎన్ రామయ్య, భవన నిర్మాణ కార్మికులు ,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ దుకాణాలకు విద్యుత్ తొలగింపు



**కోట, మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని పంచాయితీ దుకాణాలకు గ్రామ సర్పంచ్ ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు దుకాణాలకు విద్యుత్ కనెక్షన్ తొలిగించారు. ఈ విషయమై దుకాణదారులుకు 15వ తేదీలోగా దుకాణాలను ఖాళీ చేయాలని పంచాయతీ సెక్రటరీ నోటీసులు జారీ చేశారు. గడువు ముగిసిన దుకాణాలు ఖాళీ చేయకపోవడంతో పంచాయితీ సెక్రటరీ చర్యలు చేపట్టారు. అప్రమత్తమైన దుకాణాదారులు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు దుకాణాదారులకు మద్యంతర ఉత్తర్వులు బుధవారం వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి తిరుపతి పార్లమెంట్ సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.



**నాయుడుపేట( సూర్య )మేజర్ న్యూస్:-** కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కలిగించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అంటూ తిరుపతి పార్లమెంట్ సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా పోరు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సూచన మేరకు ఈనెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలు మరియు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న సంక్షేమ పథకాలు మరియు నిధుల గురించి ప్రజలకు తెలియజేసే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తెచ్చుకొని పోయే విధంగా చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో

కో కన్వీనర్ గా మనోహర్, మురళి లను,నియమించడం జరిగింది

## శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివార్లకు స్వర్ణ రథం అందించిన వేమిరెడ్డి దంపతులు

డి.పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణ రథం విశేషాలు....**

23.6 అడుగుల ఎత్తుతో ఉన్న ఈ స్వర్ణ రథానికి మధ్యలో బంగారు తాపడంతో చేసిన పార్వతీపరమేశ్వరులు, గణపతి, కుమారస్వామి మూర్తులను అత్యంత సుందరంగా కొలువుదీర్చారు. స్వామి, అమ్మవార్ల చుట్టూ అష్ట దిక్పాలకులను తీర్చిదిద్దారు. ముందు భాగంలో స్వారీ చేస్తున్నట్లు ఉండే రెండు పెద్ద అశ్వాలను రూపొందించారు. శివపార్వతుల విగ్రహాలకు ముందు భాగంలో కింద బ్రహ్మ విగ్రహాన్ని రూపొందించారు. దాంతోపాటు స్వర్ణరథంపై ఎనిమిది నందులు, దక్షిణామూర్తి, దుర్గ, వినాయకుడు, లింగోద్భవ శివయ్య రూపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు.

## రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించాలి

భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నీటి సరఫరా మొదలైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. స్పాట్ టెస్టింగ్ లు, కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి, డ్వామా పిడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవర ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ అధ్యక్షులు షేక్ అలిముత్తు ఆధ్వర్యంలో చేరికలు.



**ముత్తుకూరు ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** బ్రహ్మదేవంపంచాయతీలో గిరిజన కాలనీకి చెందిన కొన్ని కుటుంబాలు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అలీ ముత్తు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పారు.. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు

## లార్వాలను నిర్మూలిస్తే.. అన్ని రకాల జ్వరాలకు కట్టడి

### “ ఉప మలేరియా అధికారి వెల్లడి”



**దొరవారిసత్రం (సూర్య )మేజర్ న్యూస్ :-**పలు రకాల దోమ కాటు ద్వారా సంభవించే జ్వరాలను కట్టడి చేయాలంటే ప్రధానంగా వాటి మూలాలైన లార్వాలను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉండదని ఉప మలేరియా అధికారి రమేష్ బాబు అన్నారు. ఆయన దొరవారి సత్రం పిహెచ్సి పరిధిలోని నేలపట్టు గ్రామంలో జ్వరాల పరిస్థితిని పరిశీలించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో ప్రతి ఇంటిని సర్వే చేసి ఇంటి ఆవరణలో ఉన్న నీటి పాత్రల్లో లార్వాలను పరిశీలించారు. పలు గృహాల్లో లార్వాను గుర్తించి వారికి వీటి ద్వారా సంభవించే పలు రకాల జ్వరాలను గురించి తెలియజేశారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్ రామయ్య పర్యవేక్షణలో ప్రతి ఇంటిలో దోమల నిర్మూలనకై సైఫరేత్రమ్ ద్రావణాన్ని డీజిల్ మిశ్రమం చేసి ప్రతి గృహంలో స్ప్రే చేయించారు. జ్వరం సోకిన గృహాలను సందర్శించి వారి వ్యాధి తీవ్రతను, లక్షణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా ఆ గ్రామంలో రోగుల వైద్య సేవలు నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి వైద్యం అందిస్తున్నారు. ఆ గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు వైద్యారోగ్య సేవ సర్వేలో నిర్ధారిస్తున్నారు. కాచి చల్లార్చిన నీళ్లు, మంచి పోషక విలువలు కలిగిన ఆహారం, తీసుకోవాలని ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్టాఫ్ పద్మావతి, మైధిలి, గోపి కిరణ్, ఎం ఎల్ హెచ్ పి తస్లీమ్, ఏఎన్ఎంలు రమణమ్మ, వెంకమ్మ, ఆరోగ్య కార్యకర్తలువిజయ్ కుమార్,వెంకటయ్య,సుధాకర్,రత్నయ్య, ఆశా కార్యకర్తలు సుభాషిని, నిరోషా, శ్యామలలు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన

## 18సం.లు యువత




**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** నెల్లూరు రూరల్ యువ జన సైనికుడు ప్రసన్న ఆధ్వర్యంలో దాదాపుగా 20 మంది యువత జనసేన లో చేరారు,జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అంతా కూడా పవన్ కళ్యాణ్ వెంట నడిచేందుకు సిద్ధంగా ఉంది జిల్లాలో వైఎస్ఆర్సిపి నాయకులంతా పారిపోతున్నారు జిల్లాలో పదికి పది సాధించిన వైఎస్ఆర్సిపి అడ్రస్ లేకుండా పోతుంది పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ కూడా కార్యకర్తలుగా మారి జనసేనను పవన్ కళ్యాణ్ ని గెలిపించుకునేందుకు ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో సిద్ధపడ్డారని తెలిపారు ప్రత్యక్షంగా జరుగుతున్న దోపిడీ చూస్తూ చదువుకున్న యువతకి ఉద్యోగాలు ఇవ్వలేని ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు యువత అంతా కూడా సిద్ధంగా ఉంది రేపటి తరం జనసేనదే వారి భవిష్యత్తు కాపాడగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కడే అని తెలుసుకున్నారు మిత్రపక్షమైన తెలుగుదేశంతో కలిసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని ఈ కార్యక్రమంలో ప్రసన్న సిద్దు,రాజేష్, దిలీప్, లోకేష్, దినేష్, అనుదీప్ ప్రేమ్ కిషోర్ తదితరులు చేరారు.

# ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీకి బిబిఎస్ ప్లాటినమ్ బెంచ్‌మార్కింగ్ అవార్డు.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారు అయినఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భద్రత పట్ల నిబద్ధత విషయములో మరోసారి విశిష్ట గుర్తింపు పొందింది. ఫోరమ్ ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ నుండి ప్రతిష్టాత్మకమైన “ప్లాటినం బెంచ్‌మార్కింగ్ అవార్డు”ను అందుకొన్నది. ‘కార్పొరేట్స్’ విభాగంలో ‘వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్యం’లో శ్రేష్ఠత, బిహేవియర్ బేస్డ్ సేఫ్టీ (బి బి ఎస్ కార్యక్రమాలు మలు ద్వారా “జీరో–హామ్ ఇంటర్ డిపెండెంట్ సేఫ్టీ కల్చర్ (హాని రహిత పరస్పర ఆధారిత భద్రతా సంస్కృతి)”ని పెంపొందించడంలో ఎస్.ఈ.ఐ.ఎల్ తన అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, ఈ గౌరవాన్ని పొందడం వరుసగా ఇది ఐదవ సంవత్సరం కావటం విశేషం. ఇటీవల ఐఐఎం ముంబైలో జరిగిన 8వ జాతీయ సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేశారు. అందరికీ సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ బృందం చేసిన తిరుగులేని ప్రయత్నాలకు ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ... ఈ అవార్డును గెలుచుకున్నందుకు హెచ్ ఎస్ ఈ బృందాన్ని అభినందించారు. “భద్రత ప్రధానమైనది, మా ఉద్యోగులు మరియు వాటాదారులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన కార్యస్థలం అందించడానికి




మేము కట్టుబడి ఉన్నాము. భద్రత విషయములో నిరంతర వృద్ధికి ఈ అవార్డు నిజమైన నిదర్శనం. సురక్షిత సంస్కృతిని సమర్థవంతంగా అవలంబించడంలో మా సిబ్బంది నిబద్ధత ప్రశంసనీయమన్నారు. వారి విజయాల పట్ల మేము చాలా గర్వపడుతున్నాము” అని పేర్కొన్నారు. 2018నుండి కంపెనీ బి బి ఎస్ (ప్రవర్తన అధారిత భద్రత) కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. ప్రతి ఏటా భద్రతా ప్రమాణాలు మెరుగుపరుచుకుంటూ సరికొత్త రికార్డులు నెలకొల్పుతోందన్నారు.

# అదాని కృష్ణపట్నం పోర్టుపై....... రాజకీయాలు చేయెుద్దు.

### మాజీ మంత్రి సోమిరెడ్డికి మంత్రి కాకాణి హితవు.

**ముత్తుకూరు ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ఆర్థిక సంపదలో కీలకమైన అదాని కృష్ణపట్నం పోర్టుపై అఖిలపక్ష పార్టీలు రాజకీయాలు చేయకూడదని మంచి చేయాలంటూ ముఖ్యంగా రాష్ట్ర మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి చెబుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి పలికారు. శుక్రవారం మంత్రి కృష్ణపట్నం ను సందర్శించారు. కృష్ణపట్నం ఓడరేవులో కంటైనర్ టెర్మినల్ మూతపడలేదు అనే విషయాన్ని తెలియపరుస్తూ వెజల్స్ రావడం జరిగింది. ఈ సందర్భంగా నౌక లో 2800 వందల కంటైనర్లు కృష్ణపట్నం పోర్టుకు చేరుకోగా మంత్రి పరిశీలించారు. అక్కడ పోర్టు ఉన్నతాధికారులతో మాట్లాడారు. మీడియాతో కలిసి సందర్శన చేశారు. తదుపరి మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడారు. జిల్లా కృష్ణ పట్నం పోర్టు లో కంటైనర్ టెర్మినల్ తరలి పోతుంది అంటూ వస్తున్న ఆరోపణలు పై నిజాలు మీడియాకు తెలిపేందుకు కృష్ణపట్నం పోర్టు సందర్శించామన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రిగా తనపై, కృష్ణపట్నం పోర్టుపైఅసత్య ఆరోపణలు చేశారని మంత్రి అసహనంవ్యక్తం చేశారు. ఇటీవల అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి చేసిన ఆరోపణలు నిజం లేదన్నారు. కృష్ణపట్నం పోర్టులో యధాతధంగా కంటైనర్ టెర్మినల్ సేవలు కొనసాగుతాయని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కష్టకాలంలో పోర్టు ఉంటే దాన్ని ఏ విధంగా అధిగమించాలి అనే విషయం గురించి ఆలోచించాలి తప్ప ఓడరేవును మూసేస్తారంటూ నిందలు వేయడం సరికాదన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి నిబద్ధత లేని వ్యక్తి అని అతని మాటలు



నమ్మవలిసిన అవసరం లేదని మంత్రి అన్నారు. నియోజక వర్గంలో సిమెంట్ రోడ్లు నిర్మించామని అదేవిధంగా,దేవాలయాలు ఏర్పాటు చేశామన్నారు .మౌలిక సదుపాయాలు కల్పించిన కూడా అభివృద్ధి కనబడుతున్నా నా మీద గెలవలేక సోమిరెడ్డి రకరకాలుగా మాట్లాడడం సిగ్గుచేటు విషయం అన్నారు. సైదాపురం మండలం లో అక్రమ మైనింగ్ చేస్తున్నా అని అసత్య ఆరోపణలు చేశారని ఖండించారు. కృష్ణపట్నం పోర్టు పై వస్తున్న ఆరోపణలు పట్ల ప్రజలు నమ్మొద్దు అన్నారు. అధికారం వున్నా లేకున్నా ప్రజల్లోనే వుంటా అని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, పంటపాళెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, యువ నాయకులు రాగాల కోదండ రామయ్య, నాయకులు మారు సుధాకర్ రెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ శివ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకున్న బొల్లినేని

### కుటుంబానికి అండగా నిలిచిన

### కొండాపురం మండల నాయకులు

### 1,50,000 ఆర్థిక సహాయం

### ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధితుని

### పిల్లలకు విద్య అవకాశాలు కల్పిస్తాం

**కొండాపురం మేజర్ న్యూస్** అన్నపూర్ణగా అభివ ర్ణించే ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల బలవన్మరణాలు మరింత ఆందోళకరమని మాజీ ఎమ్మెల్యే ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ఇటీవల కొండాపురం మండలం గొట్టి గుండాలలో పులివర్తి శ్రీనివాసులు అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాన్ని శుక్రవారం బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు. ఆయన ఆ కుటుంబ పరిస్థితి చూసి చె లించిపోయారు వెంటనే మండల టిడిపి నాయకులతో చర్చించి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండాలని తెలిపారు. బొల్లినేని వెంకట రామారావు వారికి 25 వేల ఆర్థిక సాయం చేయగా మండల పార్టీ నాయకులు అందరూ కలిసి లక్ష 25 వేల రూపాయలువసూలు చేయగా మొత్తంగా ఒక లక్ష 50 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివించే బాధ్యత తాను తీసుకుంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా,దారుణంగా ఉందో ఈ ఘటనతో అర్థమవుతుందన్నారు. రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు సబ్సిడీలు పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతుకు ప్రభుత్వం అండగా



నిలవాలని కోరారు. ఈ సంఘటనను ప్రభుత్వం తీవ్ర అంశంగా పరిగణించి వెంటనే తగిన చర్యలు తీసుకోని బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుకు రైతే సాయం చేసుకోవాలి పులివర్తి శీను అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబాన్ని చూసిన బొల్లినేని వెంకట రామారావుఎన్ని కష్టనష్టాలు వచ్చినా రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటన జరిగినప్పుడు రైతులంతా ఆ కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. ఆ కుటుంబానికి సాయం అందించేందుకు అందరూ ముందుకు వస్తారని ఆశిస్తున్నానని అన్నారు. టిడిపి మండల నాయకులంతా ఆ కుటుంబానికి అండగా ఉండి ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకారం, క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, బద్దిపూడి మాచర్ల, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తలపనేని లక్ష్మీనారాయణ, పోలినేని రమేష్ గద్దె రామకృష్ణ, చాగంటి కృష్ణ, నర్రా నారాయణ,వేములపాటి మణి రామ్మోహన్ ,చెంచు నాయుడు పాల్గొన్నారు

## ఆత్మకూరులో నేటి జేఏసి ధర్నాను జయప్రదం చేయాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జాయింట్‌యాక్షన్‌కమిటీ పిలుపుమేరకు ఆత్మకూరులో శనివారం ధర్నా,ర్యాలీ జరుగుతాయని ఏపిజెఏసి ఆత్మకూరు యూనిట్‌కమిటీ చైర్‌పర్సన్, తాలూకా ఎన్జీవోసంఘ అధ్యక్షురాలు బి.శైలజ, ప్రధానకార్యదర్శిబి.చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ,పెన్షనర్ల సంయుక్తకార్యాచరణ కమిటి(జేఏసి) పిలుపుతో శనివారం ఉదయం 10గంటలకు ఆత్మకూరులో ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్ల కోర్కెల సాధనకోసం నిర్వహించే ఈ ర్యాలీ, ధర్నాలో అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని శైలజ, చంద్రశేఖర్‌లు కోరారు. ఉదయం 10గంటలకు ఆత్మకూరులోని తహశిల్దారు కార్యాలయానికి పెద్దఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తరలిరావాలని శైలజ, చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు.

## ఆత్మకూరులో సిఐటియు, కిసాన్‌మోర్చాల నిరసన ప్రదర్శన



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** గ్రామీణ భారత్‌బంద్, పారిశ్రామిక సమ్మెలో భాగంగా ఆత్మకూరులో శుక్రవారం సిఐటియు, సంయుక్తకిసాన్‌మోర్చాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండునుండి వందలాదిగా కార్మికులు, రైతులు తదితరులు బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా భారీ ఎత్తున వివిధ పద్దతుల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, అందులోభాగంగా తామంతా ఆత్మకూరులో నిరసన ప్రదర్శిన నిర్వాహించామని నాయకులు పేర్కొన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, వ్యవసాయమోటర్లకు మీటర్లు పెట్టరాదని, స్వామినాధన్ కమిటి శిఫార్సుల మేరకు పంటల ఉత్పత్తులకు మద్ధతు ధర నిర్ణయించాలని సిఐటియు, రైతుసంఘాల నాయకులు కోరారు. భారతరత్నఅవార్డును వ్యవసాయశాస్త్రవేత్త స్వామినాధన్‌కు ఇచ్చారేకానీ ఆయన ఆశయాలమేరకు, శిఫార్శులమేరకు వ్యవసాయ ఉత్పత్తులకు గుట్టిబాటు ధర, పంటలకు మద్ధతుధర ఇవ్వకపోవడం ఆయనను అవమానించినట్లేనని వారు పేర్కొన్నారు. 2020వ సంవత్సరంలో డిల్లీని ముట్టడించిన రైతుసంఘాలకు బహిరంగక్షమాపణ చెప్పి వ్యవసాయ నల్లచట్టాలను ఉపసంహరించుకోవాలని, దొడ్డిదారిన వాటిని అమలుపరచడం ప్రధానికి తగదని వారు హితవు పలికారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.శివప్రసాద్, మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, జిల్లా సిపిఎం సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఆంధ్రప్రదేశ్‌రైతుసంఘం ఆత్మకూరు మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, అధ్యక్షుడు కృష్ణమోహన్, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగేంద్ర, పలువురు సిఐటియు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అనూహ్యంగా సంక్షేమఫలాలు అందించిన ఘనత జగనన్నదే







### -విజయీభవయాత్రలో విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారతదేశంలో మరెక్కడా లేనివిధంగా ప్రజలకు అనూహ్యంగా సంక్షేమఫలాలు అందించిన ఘన ముఖ్యమంత్రి జగనన్నదేనని, మళ్ళీ అందరూ ఆదరించి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వవార్డు నెల్లూరుపాళెంలో ఆయన విజయీభవయాత్ర నిర్వహించారు. ఆయనకు నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విక్రమ్‌రెడ్డి దేవాలయంలో ప్రార్ధనలు చేశారు. అన్ని ఏరియాల్లో పర్యటించి అందరికీ అభివాదం చేశారు. వివిధ అభివృద్ధికి కార్యక్రమాలను ప్రారంభించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలుసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరుపాళెం అభివృద్ధికి జగనన్న 17.29కోట్ల రూపాయలు ఇచ్చారని, జగనన్నలేఅవుట్‌కు 1.85కోట్ల నిధులు వ్యయం చేశారని, గడపగడపకుమనప్రభుత్వం కార్యక్రమం ద్వారా 2.4లక్షల రూపాయలు మంజూరుచేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్ని ప్రాంతాలు అభివృద్ధిపథంలో ఉండాలన్న లక్ష్యంగా అనేకానేక పథకాలు రూపకల్పనచేసి అమలుచేశారన్నారు. అనేక సంస్కరణలు తెచ్చారని, అనేక వ్యవస్థలు అమలులోకి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా మళ్ళీ వైసిపిని ఆదరించి అభిమానించి ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా విశేషంగా కృషిచేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని అందరూ ఆదరించి భారీ మెజారిటీతో విజయం చేకూర్చాలని మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మొలబంటి రాజశేఖర్, పొడమేకల పెంచలయ్యయాదవ్, ఏఎంసి మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి యువత జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు పర్వీన్, సయ్యద్ సమీర్‌బాషా, కలామ్,కొండా వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, గంగాధర్‌రెడ్డి, తుమ్మల కొండారెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, పమిడిపాడు సర్పంచ్ మాలెపాటి సతీష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గౌతంరెడ్డి విగ్రహానికి విక్రమ్‌రెడ్డి ఘననివాళులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** దివంగత రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఘననివాళులర్పించారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో విక్రమ్‌రెడ్డి విజయీభవయాత్ర నిర్వహించేందుకు విచ్చేశారు. ఈసందర్భంగా నెల్లూరుపాళెం కూడలిలో ఉన్న తన అన్న గౌతంరెడ్డి విగ్రహానికి విక్రమ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయనను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మొలబంటి రాజశేఖర్, పొడమేకల పెంచలయ్యయాదవ్, ఏఎంసి మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి యువత జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు పర్వీన్, సయ్యద్ సమీర్‌బాషా, కలామ్,కొండా వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, గంగాధర్‌రెడ్డి, తుమ్మల కొండారెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, పమిడిపాడు సర్పంచ్ మాలెపాటి సతీష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## తారురోడ్డుపనులకు శ్రీకారం చుట్టిన ఎంపిపి "కేతా"




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కనుపూరుపల్లి, నల్లపురెడ్డిపల్లి, మురుగుళ్ళ గ్రామాలకు వెళ్ళే రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి భూమిపూజచేసి శ్రీకారం చుట్టారు. అనాదిగా ఆత్మకూరు-బట్టేపాడు రోడ్డునుండి నల్లపురెడ్డిపల్లి, మురుగుళ్ళలమీదుగా కనుపూరుపల్లికి వెళ్ళే రహదారి అత్యంత దయనీయంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు మరమ్మత్తులు చేయించాలని కోరుతుండేవారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పంచాయతీరాజ్‌శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించిన వేణుగోపాల్‌రెడ్డి తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజచేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈరోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని, తద్వారా 3గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి ఈరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేయించినందుకు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. నిధులమంజూరుకు యత్నించిన కేతా వేణుగోపాల్‌రెడ్డికి కూడా ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్ల వెంకురెడ్డి, ఏడెం పెంచలరెడ్డి, శంకరయ్యయాదవ్, శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదలతో జగన్ కు వణుకు

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్సూర్య మేజర్ న్యూస్** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలతో జగన్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ కోణంలో వచ్చిన సినిమాలను చూసి ఏ ముఖ్యమంత్రి భయపడని విధంగా రాజధాని ఫైల్స్ సినిమా చూసి జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. సామాజిక బాధ్యతతో తీసిన సినిమా చూసి భయపడాల్సిన అవసరం ఏమని ప్రశ్నించారు.34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపంగా తీసిన సినిమా రాజధాని ఫైల్స్ అని అన్నారు. 34 వేల మంది రైతులు ఎలాంటి షరతులు లేకుండా రాజధాని నిర్మాణానికి తమ తమ పొలాలు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడగంగానే ఇచ్చారని తెలిపారు. వారి త్యాగాలను రాష్ట్ర ప్రజలు మరిచిపోరన్నారు. వేల మంది రైతుల త్యాగాలను సీఎం జగన్మోహన్ రెడ్డి బూడిదలో పోసిన పన్నీరు చేశారని విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం 34,000 మంది రైతులు తమ పొలాలను 34 వేల ఎకరాలను ఇస్తే సీఎం జగన్ రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. భారతదేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం 30 వేల ఎకరాలు సేకరిస్తేనే తాను రాజధాని నిర్మాణానికి అంగీకరిస్తానని అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో జగన్ మోహన్ రెడ్డి బీకర ప్రగల్బాలు పలికారని అన్నారు. మడమ తిప్పను అన్న జగన్మోహన్ రెడ్డి రాజధాని నిర్మాణంలో యూటర్న్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రానికి రాజధాని ఉండాలి, ఆ ప్రాంతంలో మౌలిక వసతులు ఉండాలన్నారు.తద్వారా వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశము కలుగుతుంది అన్నారు.రాజధాని ప్రాంత రైతుల పొలాలకు ధరలు పెరగడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, రాజధాని ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఆలోచించిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే రైతులు తమ భూములను ఇచ్చారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన రాజధాని నిర్మాణాలు ప్రభుత్వం మారిన వెంటనే అలాగే ఆగిపోయాయని అన్నారు. రాజధాని నిర్మాణం చేసే అనుభవం,పట్టుదల వైసీపీకి లేదన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని ప్రగల్బాలు పలికి అసలు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఒక వైసీపీ సీనియర్ నాయకుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలంటున్నారని అన్నారు. వైసీపీ నాయకులకు రాజధాని నిర్మాణంపై సిత్త శుద్ధి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ను మూడు రాజధానులు పేరుతో జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు నిలువు దోపిడీ చేశారని ఆరోపించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి అనుచరులు, ఇసక, గ్రావిల్,మట్టి మైనింగ్ లను దోచుకుని దాచుకునే పనిలో ఉన్నారే తప్ప, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ ఉన్నారు.

# వెలకట్టలేని వాలంటీర్ల సేవలు.









**ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధుల్లా సేవలందిస్తున్న వాలంటీర్లు.**

**సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య.**

**తిరుపతి జిల్లా నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేట లోని కేకే కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. గ్రామ వార్డు వాలంటీర్లుగా ఉత్తమ సేవలందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సేవామిత్రా, సేవారత్న పురస్కారాలను అందుకున్న వాలంటీర్లకు సన్మానం చేసినా అనంతరం ఆయన మాట్లాడుతూ

నిరంతరం ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల వివరాలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రభుత్వం అమలుజేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందించడంలో వలంటీర్ల పాత్ర కీలకమనిహొ పేర్కొన్నారు.హొ కరోనా కష్టకాలంలో కుటుంబ సభ్యులు కూడా బాధితులకు దూరంగా వున్న సమయంలోహొవలంటీర్లు అండగా నిలిచారన్నారు. నాయుడుపేట పట్టణ మరియు రూరల్ మండల పరిధిలోనిహొహొఉత్తమ వాలంటీర్లకు అవార్డులను అందించి ఎమ్మెల్యే వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమ్ రాజ్ కుమార్, మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,వైసిపి జెసిఎస్ కన్వీనర్ తిరుపతి జిల్లా వైసీపీ కార్యదర్శి కిషోర్ యాదవ్, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ ఎస్ సి సెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య, వైసీపీ నాయకులు బైనా మల్లికార్జునరెడ్డి, చదలవాడ కుమార్, , పెర్నాటి రాహుల్, రత్నశ్రీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పేదల ఆశయాలు నెరవేరుస్తాం.ప్రగతి బాటలో నడిపిస్తాం,తెలుగుదేశంకు పట్టం కట్టండి:గణపర్తి కిషోర్ నాయుడు.







**సంక్షేమ సారధి,అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచండి.**

**యాకశిరిలో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం.**

**చిట్టమూరు మేజర్ న్యూస్** పేదల ఆశయాల కనుగుణంగా పనిచేసి,ప్రగతి ప్రధాన నడిపిస్తామని,తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జి,మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం చిట్టమూరు మండలం యాకసిరిలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,తిరుపతి పార్లమెంటరీ ఐటీడీపీ కార్యదర్శి బసివిరెడ్డి కృష్ణారెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు వేగూరు బలరామయ్య,సీనియర్ నాయకులు మణి నాయుడు,శీను నాయుడు,శిఖామణి,మాచిరెడ్డి సురేంద్రరెడ్డి,పుల్ల సుబ్రమణ్యం, బూత్ కన్వీనర్ లు గోపాలయ్య, అశోక్,యువ నాయకులు అభిషేక్,హర్షలతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టోపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళుగా పేదలకు సంక్షేమ పథకాల అమలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో సంక్షేమ సారధి,అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,సర్పంచ్ రాజేష్ రెడ్డి,బిసి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య, కల్లూరు మణి,మండల నాయకులు ఆంకయ్య,శ్రావణ్,సిహెచ్ మురళిధర్,ఉదయ్,గణపతి,కావలి సునీల్,హరిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# వెంకటగిరి మున్సిపాలిటీ లోనే ఎందుకు ఇలా

### రోడ్డుకు అడ్డంగా అక్రమ నిర్మాణాలు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

### కన్నెత్తి చూడని మున్సిపల్ కమిషనర్ బి వెంకటరామయ్య

**వెంకటగిరి మేజర్ న్యూస్** వెంకటగిరి పట్టణంలో యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలను అడ్డూ అదుపూ లేకుండా నిర్మిస్తున్నారు. పట్టణంలోని స్థానిక 15వ వార్డు గొల్లపాళెం నందు మున్సిపల్ సిమెంట్ రోడ్డుని ఆక్రమించి అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా ఇల్లు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని 15వ వార్డులో నివసిస్తున్న ప్రజలు గత రెండు రోజులుగా మున్సిపల్ అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణం గురించి టౌన్ ప్లానింగ్ అధికారులకి సమాచారం ఇవ్వగా ఏదో వచ్చాము చూశామన్న రీతిలో మొక్కుబడిగా వచ్చి వెళ్లారు. ఈ విషయాన్ని 14వ తేదీన మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య కి తెలియజేయగా వెంటనే మా సిబ్బందితో వచ్చి నిర్మాణాన్ని ఆపిస్తామని చెప్పారే గాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు.మున్సిపల్ పరిధిలో జరిగే



ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండటంతో ఆక్రమణదారులు ఇలా రెచ్చిపోతున్నారని 15 వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. సమస్యకి పరిష్కారం దొరక్కపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు...

# వాలంటీర్ ఉద్యోగంతో యువత జీవితంపై గొడ్డలివేటు

### గంజాం రాఘవేంద్ర

**కొండాపురం మేజర్ న్యూస్** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా రాఘవేంద్ర మీడియాతో మాట్లాడుతూ..మెరుగైన చదువులు, కార్పొరేట్ ఉద్యోగాలు దూరం చేసి జీవితాలు నాశనం చేశారని , వాలంటీర్ ఉద్యోగాల పేరుతో యువత జీవితాలను జగన్ రెడ్డి నాశనం చేశాడని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాఘవేంద్ర నెల్లూరు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్ యువత ప్రపంచంతో పోటీ పడి ఉద్యోగాలు పొందేవారు. దేశ విదేశాల్లోని కార్పొరేట్ ఉద్యోగాలు, గ్రూప్స్, సివిల్స్ ఉద్యోగాల్లో అగ్రస్థానంలో నిలిచారు. కానీ, గత ఐదు సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు. ఉద్యోగ నోటిఫికేషన్లపై మాట తప్పారు. ఉద్యోగాలెక్కడ అని అడిగితే వాలంటీర్ ఉద్యోగాలిచ్చామని చెప్పడం బాధాకరమన్నారు. బీటెక్, ఎం టెక్, ఎంబీఏ లాంటి ఉన్నత చదువులు చదివిన వారిని వాలంటీర్ ఉద్యోగాలకు పరిమితం చేసి రాష్ట్ర భవిష్యత్తుని నాశనం చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా మానవ వనరులే తరగని ఆస్తి. అందుకే రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగాలు కల్పించేందుకు చంద్రబాబు తపించారు. స్టడీ సర్కిల్స్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చారు. వేలాది ఉద్యోగాలు కల్పించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి కార్పొరేట్ ఉద్యోగాలు పొందేలా చేశారు. మూడు సార్లు డీఎస్సీ నిర్వహించి 20 వేల టీచర్ ఉద్యోగాలిచ్చారు. పెట్టుబడులు ఆకర్షించి,




పరిశ్రమలు తెప్పించి మరో ఐదు లక్షల ఉద్యోగాలిచ్చారు. తద్వారా ఆయా కుటుంబాలన్నీ బాగుపడ్డాయి. జగన్ రెడ్డి వచ్చాక ఒక్క జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. పెట్టుబడులు తరిమేసి, పరిశ్రమల్ని మూతవేయించి యువత జీవితాలను చిత్తుచేశారు. ఎంతసేపూ వాలంటీర్ ఉద్యోగాలిచ్చామంటూ.. రాష్ట్రంలోని యువతను మానవ కవచంలా మార్చుకుని వారి జీవితాలను బలిపెట్టారు. జగన్ రెడ్డి పనితీరుకు 24% నిరుద్యోగంతో ఏపీ అగ్రస్థానంలో నిలవడం నిదర్శనం. యువత జీవితాలను చిత్తు చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టి చంద్రబాబును గెలిపించుకున్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాకారమవుతాయని గంజాం రాఘవేంద్ర పేర్కొన్నారు.

## మెట్ట ప్రాంతం అంటే మమకారం

### ఉదయగిరి అంటే ప్రత్యేక అభిమానం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుమాటి పురందేశ్వరి



**వింజమూరు మేజర్ న్యూస్** మెట్ట ప్రాంతం అంటే నాకు మమకారం ఉదయగిరి అంటే ప్రత్యేక అభిమానం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు మాటి పురందేశ్వరి పేర్కొన్నారు. నెల్లూరులో ఎన్నికల సన్నాహ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పురందేశ్వరి ఉదయగిరి బిజెపి సమన్వయకర్త రంగారావు తో మాట్లాడుతూ మా తండ్రి నందమూరి తారకరామారావు పార్టీ ఆవిర్భావంలోనే ఉదయగిరి రాజకీయాలలో ప్రత్యేక సంతతిని సంతరించుకుందని ఆమె తెలిపారు. ఆ రోజుల్లోనే నాన్న ఎన్టీఆర్ పిలుపుమేరకు టిడిపి అభ్యర్థి బరిలో ఉన్న ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడంతో ఆయనను గెలిపించారన్నారు. అంతటి రాజకీయ చైతన్యం కలిగిన ఉదయగిరి అంటే ప్రత్యేక అభిమానం అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో నెల్లూరు జిల్లా లోని ఉదయగిరి ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. మెట్ట భూములు ఉన్న ఈ ప్రాంతంలో త్రాగు సాగునీరు అందిస్తే భూములు సస్యశ్యామలం అవుతాయని, అదేవిధంగా ప్రభుత్వ భూములు ఉన్న ఈ ప్రాంతంలో ఇండస్ట్రీ అబ్బుగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి దొరికి వలసలు నివారించవచ్చు అని తెలిపారు. ఉదయగిరి పై ఇంతటి అవగాహన తో పురందేశ్వరి మాట్లాడడంతో ఉదయగిరి ఇంచార్జి రంగారావు ఒక వింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఉదయగిరి నుంచి వచ్చాము అనగానే మిగతా వారితో మాట్లాడేది పక్కనపెట్టి ఉదయగిరిపై మాట్లాడడం ఆనందాన్ని ఇచ్చిందని రంగారావు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి కోటపై బిజెపి జెండా ఎగరాలని అందుకు బలంగా కృషి చేయాలని ఉదయగిరి నేతలకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు ఉన్నారు.

### సారిక దేవి అలంకారంలో శ్యామలాదేవి



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని ప్రసన్న రెడ్డి నగర్ లో వేంచేసియున్న శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్యామలాదేవి శుక్రవారం దేవి నవరాత్రులలో భాగంగా సారికా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు జ్ఞాన స్వరూపిణి అయిన అమ్మవారు ధరించిన పది రూపాయలే దశ మహా విద్యలని తెలిపారు సారిక శ్యామల కలలు సంగీతం నృత్యం మొదలైన వాటిల్లో పొందడానికి ప్రధానంగా భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు సాయి స్వామి తెలిపారు సారిక అనే పదానికి అర్థం తీగ వాయిద్యం అనే వంతెనకు మార్గం అని అర్థం ఆమె సృష్టి యొక్క అన్ని సంగీత శబ్దాలకు స్వరూపమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### బ్యాంకర్లు నూరుశాతం లక్ష్యాలు సాధించాలి.




**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉయగిరి క్లస్టరు పరిధిలోని వివిధ బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నూరుశాతం సాధించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కు మార్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు స్వయం సహాయ సంఘాల సభ్యులకు, రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. రికవరీ శాతం పెంచాలన్నారు. వీఎంజీవీ లోన్ల మంజూరులో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమదృష్టికి తీసుకు రావాలన్నారు. గోదాముల నిర్మాణానికి 25 శాతం నుండి33శాతం రాయితీ వుంటుంది, వాటిని ప్రోత్సహించాలి. పశుకిసాన్ క్రెడిట్ కార్డునుప శు పోషకకుటుంబాలు ఉపయోగించు కోవాలన్నారు.. డిపాజిట్ల సేకరలో ఉదయగిరిక్లస్టరు 1.52శాతంలో వున్నామన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పంట: రుణాలు మంజూరుచేయాలన్నారు. ఈసమావేశంలో నాబార్డు ఏజీఎం రవిసింగ్ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**ఉదయగిరి, మేజర్ న్యూస్** వస్తు విక్రయదారులు వినియోగదారులకు తూనికలు, కొలతల్లో మోసం చేస్తే చర్యలు తప్పవని ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాల తూనికల, కొలతల డిప్యూటీ కంట్రోలర్ కే. ఐజాక్ హెచ్చరించారు. శుక్రవారం ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు మండలాల్లో మూడు బృందాలు తూనికలు, కొలతలపై దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలక్ట్రానిక్ కాటాలు ప్రతి ఏడాదికి ఒకసారి చెక్ చేయించు కోవాలన్నారు. అలాగే నాన్ ఎలక్ట్రానిక్ కాటాలు రెండేళ్లకోసారి రాళ్లకు ముద్రలు వేయించుకోవాలన్నారు. పలు కాటాల్లో ఉన్న అవకతవకలను గుర్తించి కేసులు నమోదు చేసి అపరాధరుసుం విధించారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, రాందాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 18 న సిరామిక్ పూర్వ విద్యార్థుల అల్యూమిని మీట్.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** గూడూరు లోని సిరామిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఫిబ్రవరి18 వతేదీన అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిరామిక్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం "అల్యూమిని మీట్" నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాల లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా కళాశాల లో వసతుల కల్పనకు, అభివృద్ధికి సహకరిస్తుండడంఅభినందనీయం అన్నారు. అల్యూమిని అసోసి యేషన్ వ్యవస్థాపకులు, పూర్వ ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ 1956లో సిరామిక్ కళాశాల ఏర్పాటై సిరామిక్ టెక్నాలజీ విద్యాబోధనలో రాష్ట్రం లోనేఏకైకవిద్యాసంస్థగాపేరుగడించి ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడం గర్వకారణం అన్నారు. ఈ కళాశాల విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత ఉద్యోగాలలో రాణిస్తూ కళాశాల కీర్తిని పెంచాతున్నారన్నారు. 1986 లో ఆటా నమస్ స్టేటస్ సాధించిందన్నారు. సింగిల్ బ్రాంచ్ విద్యా సంస్థ గా సధరన్ రీజియన్ లోనే ఇలాంటి కళాశాల లేదన్నారు. అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జీ ఐ సీ టీ అధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం, కోశాధికారి పాండు నాయుడు, సభ్యులు గుండు సుబ్రహ్మణ్యం,రాచాల నరసింహులు,అరుణ్ కుమార్‌లి లు మాట్లాడుతూ కళాశాలలో విద్యాభ్యాసం చేసి ఉన్నతమైన సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుని దేశ, విదేశాలలో స్థిర పడిన తాము పూర్వవిద్యార్థులందరినీ సమీకరించి స్వచ్ఛందంగా కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యులం కావాలనే సంకల్పంతో అల్యూమిని అసోసియేషన్ గా ఏర్పడినట్లు వెల్లడించారు.వాయిస్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ పూర్వ విద్యార్థుల సంపూర్ణ సహకారంతో తొలి విడత గా కళాశాల సమస్యల పరిష్కారానికి విజయవంతంగా కృషి చేశామన్నారు.కళాశాల అభివృద్ధి కి నిధుల సమీకరణ, టెక్నాలజీ షేరింగ్, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. హాస్టల్,మరుగుదొడ్లు సౌకర్యం లేక, ఇతర సౌకర్యాలలేమి కారణం గా గతం లో ప్రవేశాల సంఖ్య తగ్గిందన్నారు. అటువంటిపరిస్థితులలో పూర్వ విద్యార్థులందరమూ విరాళాలు అందించి 20 లక్షల రూపాయల వ్యయం తో హాస్టల్ మరమ్మత్తులు, మరుగుదొడ్లు ఏర్పాటు, మినరల్ వాటర్ ప్లాంట్, ప్రాక్టికల్స్ కు ఫర్ నేస్ లు సమాకుర్చడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం కూడా అసోసియేషన్ సభ్యుల అందరి సహకారం తో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యం గా "అల్యూమిని మీట్" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల పూర్వ విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏవో బాబు, అధ్యాపకులు జగదీశ్, కామేశ్వర రావు, వెంకటేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జీ ఐ సీ టీ అధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం, కోశాధికారి పాండు నాయుడు, సభ్యులు గుండు సుబ్రహ్మణ్యం,రాచాల నరసింహులు,అరుణ్ కుమార్.

## వైసీపీని వీడి టీడీపీ లో చేరిన 12వ వార్డు మహిళలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలితెలుగుదేశం నాయకులు పులి శ్రీనివాసులు, బొమ్మ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 12వ వార్డు కు చెందిన మహిళలు వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కుమ్మరగుంట కనకమ్మ, అక్కిలగుంట విజయమ్మ, వారి అనుచరులకు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి క్రిష్ణారెడ్డి భరోసా కలిపించారు.

## రథసప్తమిను పురస్కరించుకొని గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు నడిమూరు నందలి శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవతలకు రథసప్తమిని పురస్కరించుకొని స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఉదయాన్నే అభిషేకములు జరిపించి స్వామి వారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు

## పేదలకు దుప్పట్లు పంపిణీ.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** హీరాబెన్ మాతాజీ గ్లోబల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా రాష్ట్ర కాపు నాడు కార్యదర్శి శ్రీ కంకణాల పెంచల నాయుడు గూడూరు పట్టణంలోని సంగం థియేటర్ కూడలి వద్ద పేదలకు దుప్పట్లు,పళ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు.

## అదాని ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం



**ముత్తుకూరు ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** ఆదోని ఫౌండేషన్ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కృష్ణపట్నం గ్రామంలో అంగనవాడి పిల్లలకు గర్భవతులకు బాలింతలకు గ్రామ పెద్దలకున్యూట్రిషన్ కి సంబంధించిన విధంగా రకరకాల వంటకాలను తయారు చేసి మధ్యాహ్నం భోజనం పెట్టామని తెలిపారు. శుక్రవారం దాదాపు 120 మందికి పైగా భోజనం చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందన న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదా నీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజన్ సీనియర్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు సపోర్షన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాతమ్మ మరియు టి రవీంద్ర సంగిని రేవతి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దువ్వూరు సమక్షంలో గ్యాస్ కనెక్షన్లు అందజేత.



**ముత్తుకూరు ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** పోలం రాజు గుంట గ్రామ సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి సమక్షంలో శుక్రవారం స్థానికులకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ జరిగింది. అర్హులైన 55 మంది లబ్ధిదారులకు ఈ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడారు. పేదలు ఇబ్బందులు పడకుండా గ్యాస్ కనెక్షన్లు ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్ ప్రతాప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వీఆర్ఎలసమస్యలు పరిష్కరించాలని వినతి

**ఉదయగిరి మేజర్ న్యూస్** దీర్ఘకాలికంగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని శుక్రవారం మండలంలోని వీఆర్ఎలు డిప్యూటీ తహసీల్దారు కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా మండల వీఆర్ ఎ ల సంఘం అధ్యక్షులు దుగ్గయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. 2018 నుంచి కోత విధించిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. బకాయిలు ఇవ్వకుండా రూ.500లు తాత్కాలిక డీఏ ఇవ్వడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఎలకు ఇస్తున్న వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారానికి విజయవాడలో ఈనెల 18, 19, 20వ తేదీల్లో రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే 20వ తేదీ అనంతరం ఏ రోజు నుంచైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎలు శ్రీనివాసులు, పుర షోత్తం, పరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అదానికే రత్న క్రికెట్ టోర్నమెంటు ప్రారంభోత్సవం



**ముత్తుకూరు ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** అదాని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కృష్ణపట్నం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగింది. శుక్రవారం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అ దాని ఫౌండేషన్ హెచ్ ఓ డి రాజేష్ రంజన్ విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించడం జరిగింది. కృష్ణపట్నం పరిసర ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు ఉత్సాహంగా ఈ టోర్నమెంట్ లో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, రమేష్, సాహుల్ హమీద్, ఆ జీవ వారియర్స్ మరియు కృష్ణపట్నం గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం -ఎంపీ ఆదాల



**57 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**రూ. 57.59లక్షల చెక్కులను**

**లబ్ధిదారులకు అందించిన ఎంపీ**

**ఆర్థికంగా సహాయ సహకారాలు**

**అందించిన ప్రత్యేక కృతజ్ఞతలు**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. శుక్రవారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గలో వివిధ రకాల వ్యాధులతో బాధపడి హాస్పిటల్ లో సొంత ఖర్చులు తో చూపించుకున్న 57 మంది బాధితులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సీఎం సహాయనిది ద్వారా రూ.57.59 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అందరికీ ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం 57 మందికి 57.59 లక్షల విలువైన చెక్కులను అందజేస్తున్నామని, మరికొన్ని చెక్కులను కూడా బాధితులకు త్వరలోనే అందిస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అన్ని విధాల సహకరించిన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారి హరికృష్ణలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తమ ఆర్థిక స్థితిగతులు సక్రమంగా లేనందువల్ల మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని సంప్రదించడం జరిగిందని, వెంటనే తమకు అవసరమైన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులను మంజూరు చేయించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి తమ తమ కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వచ్చే ఎన్నికల్లో తమ ఓటును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆదాల ప్రభాకర్ రెడ్డికి వేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు పొందిన బాధితులు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పొందిన పలువురు బాధితులకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసి చైర్మన్ కోటేశ్వరరెడ్డి తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

# కుంటపురంలో అభివృద్ధి జరిగిందంటే ఎమ్మెల్యే రామిరెడ్డి వలనే గుడ్లూరు మాల్యాద్రి

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం వైకుంఠపుర ప్రాంతవాసులు బాధపడుతున్నప్పుడు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా విద్యుత్ అధికారులతో మాట్లాడి వైకుంటపురంలోనే లో వోల్టేజ్ సమస్య లేకుండా ట్రాన్స్ఫారంలను ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం వాటి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రామిరెడ్డి వైకుంటపురం మాజీ కౌన్సిలర్ గుడ్లూరు మాల్యాద్రి టెంకాయ కొట్టి ప్రారంభించారు. వైకుంఠ పురం లో వోల్టేజ్ సమస్య లేకుండా తీర్చడం జరిగింది. అనంతరం గుడ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ, కావలి వైకుంఠపురం లోనే 34,35 వార్డులో 10 సంవత్సరాల్లో అభివృద్ధి వేగవంతంగా జరిగిందని, అలాగే ఇక్కడ ఊటీ రూపాయలు పెట్టి వైద్యశాలను నిర్మించడం జరిగిందని, అలాగే 40 లక్షల రూపాయలు పెట్టి రోడ్లు డ్రైనేజీల్ని ప్రారంభించడం జరిగిందని. అలాగే వైకుంఠపురం లో ఉన్న చెరువు ప్రజలు రాకపోకలకు రోడ్డు మంజూరు అయ్యిందని ఎంతోమంది అర్హులకు పెన్షన్లు, వైయస్సార్కనుక , అమ్మ ఒడి, పథకాలు వంటివి రాష్ట్ర ముఖ్యమంత్రి



వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని ఆయన తెలిపారు. కావలి పట్టణములో అభివృద్ధి జరిగిందంటే అది ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వలనే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన కల్పించాలి

## -దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి.యన్.బాబు.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో గురువారం నాడు విద్యుత్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి.యన్.బాబు జిల్లాలోని విద్యుత్ రెవిన్యూ కార్యాలయాల అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ , ఉపవిద్యుత్ రెవిన్యూ కార్యాలయాల జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి.యన్.బాబు మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 2023- 24 ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన అకౌంట్స్ ను మే 31 తేదీ లోపల ఆడిట్ చేసి పూర్తి చేయాలని తెలిపారు. ఆర్థిక సంవత్సరం జరిగిన లావాదేవీలను సక్రమంగా పొందుపరిచారా లేదా చెక్ చేసుకోవాలని తెలియజేశారు. రెవిన్యూబకాయలు 100% రాబట్టాలని , ప్రభుత్వ సర్వీసుల బకాయిలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన కల్పించాలని , వినియోగదారునికి సకాలంలో సక్రమంగా బిల్లు అందుతుందా లేదా అని తనిఖీ చేయాలని తెలిపారు.ఇక ఇంటర్నల్ ఆడిట్ మొత్తం కంప్యూటరైజెడ్ చేయడం జరిగిందని ఇక పేపర్ వర్క్ ఉండదని తెలియజేశారు. ఏదైనా ఆడిట్ కు సంబంధించిన పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి వినియోగదారుడు బిల్ అందించిన 15 రోజుల లోపల బిల్లు కట్టుకుంటే సర్ చార్జీ పడకుండా ఉంటారని తెలియజేశారు.అనంతరం విద్యుత్ భవన్లోని ట్రైనింగ్ సెంటర్ తనిఖీ చేయడం జరిగింది. ట్రైనింగ్ ఎలా జరుగుతుంది , వారికి ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాల చంద్ర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ.సోమశేఖర్ రెడ్డి , అకౌంట్ ఆఫీసర్ విజిత జిల్లాలోని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

## కావలి రూరల్ పట్టపు గ్రామాల నుంచి భారీగా టిడిపిలో చేరికలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ప్రముఖ పారిశ్రామిక కావ్య కృష్ణారెడ్డి నియమించబడినప్పటి నుండి కావలి నియోజకవర్గం లోని పట్టణము మరియు రూరల్ ప్రాంత వాసులు రోజు రోజుకి భారీగా తెలుగుదేశంలో చేరుచున్నారు అదే విధంగా శుక్రవారం చెన్నై పాలెం లో చిన్న పట్టపాలెం గ్రామస్తులు వైసీపీని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేలా, కావలిలో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించేందుకు కృషి చేయాలి అన్నారు. అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పించి ప్రతి ఒక్కరిని మర్చిపోనని ఏ సమస్య వచ్చినా మీకు నేను అండగా ఇస్తానని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ,రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సభ్యులు సోమయ్య, రమణ, చిట్టిబాబు పెంచలయ్య, గోవిందు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణములను సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన ఆరుగురికి 14 లక్షల రూపాయల చెక్కులు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం బాధలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు బాధితులు ఉన్నారు.

## గజమాలతో కావ్య ను సత్కరించిన నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 20వ వార్డు అధ్యక్షులు చెన్నంశెట్టి పెంచలయ్య ఆధ్వర్యంలో అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య క్రిష్ణారెడ్డి ని గజమాలతో సత్కరించారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయనను బొకేలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ జెండాను కావలి నియోజకవర్గంలో రెపరెపలాడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, 24వ వార్డు ఇంచార్జి చిన కోటయ్య, బీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు పసుపులేటి చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు యర్రంశెట్టి గోపాల్, భోగిశెట్టి హాజరత్, వాయుగండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.